నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం సెప్టెంబర్ 11: విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ అన్వరులూం కాలేజ్ ఫీడర్,11 కేవీ హుమాయూన్‌నగర్ ఫీడర్,11 కేవీ పెరల్ రెజిన్సి ఫీడర్‌లలో గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి 11:30 వరకు..
బడా మసీద్,ప్రియా థియేటర్,మల్లేపల్లి చౌరస్తా,భారత్ గ్రౌండ్ ప్రాంతాలు

ఉదయం 11 :30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు..
హుమాయూన్‌నగర్,మెహిదీపట్నం ,ఎంఐజీ హెచ్,శ్రీరాంనగర్,మురాద్‌నగర్ ప్రాంతాలు

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 :30 వరకు.....
లక్డీకాపూల్,ఫ్యాప్సి బిల్డింగ్,బజార్ ఘాట్, ప్రగతి ప్రెస్ ప్రాంతాలు

విజయ్‌నగర్ కాలనీలో అభివృద్ధి

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్‌మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఎస్‌బి కాలనీలో ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్,ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి డాక్టర్ షేక్‌ఖాసీంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. – మెహిదీపట్నం



అభినందనలు: తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేశ్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, రాష్ట్ర గౌడ హాస్టల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు,రాష్ట్ర గౌడ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పులి లక్ష్మీపతి గౌడ్, రాష్ట్ర కల్లు గీత పరిశ్రమల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.హన్మండ్లుగౌడ్, పలువురు గౌడ సంఘాల ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు. – కాచిగూడ

నరేంద్రపార్కు పనుల్లో వేగం పెంచండి

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, సెప్టెంబర్ 11: నల్లకుంట డివిజన్ నరేంద్ర పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం సంబంధిత హార్టికల్చర్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే పార్కును సందర్శించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పార్కులో సుదీర్ఘకాలంగా పెండింగ్ పడిన పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ విభాగం సూపర్‌వైజర్ భాస్కర్, పార్కు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నరేంద్రపార్కులో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలతో పోటెత్తిన వరదల వల్ల ముంపునకు గురైన బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడు రాష్ట్ర మేరు సంఘం అడ్వైజర్ కీర్తి రాజగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ మేరు రాష్ట్ర సంఘం ప్యానల్ సభ్యులతో ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల కిట్‌లను అందజేశారు. – అబిడ్స్, సెప్టెంబర్ 11

పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయండి

అంబర్‌పేట, సెప్టెంబర్ 11: అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్‌లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బుధవారం జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిశారు. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్లలో చేయాల్సి ఉన్న పనులకు సంబంధించిన ప్రతిపాదనల జాబితాను జోనల్ కమిషనర్‌కు అందజేశారు.

జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు ప్రతిపాదనల జాబితాను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

హెల్ప్‌ఏజ్ ఇండియాకు విద్యార్థుల విరాళం

అంబర్‌పేట, సెప్టెంబర్ 11: హెల్ప్‌ఏజ్ ఇండియా సంస్థకు బాగ్‌అంబర్‌పేట, మల్లికార్జుననగర్‌లో గల రోజ్ బడ్స్ హైస్కూల్ విద్యార్థులు రూ.87,706 మొత్తాన్ని విరాళంగా అందజేశారు. ఈ పాఠశాలకు చెందిన 3వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సంస్థ కోసం విరాళాలను సేకరించారు. ఆ మొత్తాన్ని పాఠశాల డైరెక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డిలు బుధవారం సంస్థ సీనియర్ మేనేజర్ సుభాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయా తరగతిలో అధికంగా విరాళాలు సేకరించిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు.

హెల్ప్‌ఏజ్ ఇండియా మేనేజర్‌కు విరాళాన్ని అందజేస్తున్న రోజ్ బడ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి

నిమజ్జనానికి గణనాథులు వెళ్లేలా ఏర్పాట్లు చేయండి

అంబర్‌పేట, సెప్టెంబర్ 11: అంబర్‌పేట ఛే నెంబర్ ఫ్లైఓవర్ కింద నుంచి గణనాథులు నిమజ్జనానికి వెళ్లేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నగర అదనపు కమిషనర్(లా అండ్ ఆర్డర్) విక్రమ్‌సింగ్ మాన్ చెప్పారు. ఛే నెంబర్‌లో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్నందున పెద్ద వినాయకుల నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా రూట్ మ్యాప్‌ను పోలీసులు తయారు చేశారు. ఆ విషయాన్ని తెలుసుకునేందుకు ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ కె.అశోక్ కుమార్, ఈస్ట్‌జోన్ డీసీపీ డి.బాలస్వామి, అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, కాచిగూడ ఏసీపీ రఘు, నేషనల్ హైవే ఆర్ అండ్ బీ డీఈ బి.సరిత, సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తదితరులతో కలిసి అడిషనల్ సీపీ ఛే నెంబర్ నుంచి బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న శ్రీరమణ చౌరస్తా వరకు వెళ్లారు. స్వయంగా రూట్‌ను పరిశీలించారు. ఎన్ని ఫీట్ల ఎత్తు గల వినాయకులు ఈ రూట్ నుంచి వెళ్లడానికి వీలు ఉంటుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం రోజు వరకు ఫ్లైఓవర్ కింద ఎలాంటి గుంతలు లేకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు.

ఛే నంబర్‌లో గణేష్ నిమజ్జన రూట్ వివరాలను తెలుసుకుంటున్న నగర అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ విశ్వప్రసాద్

తెలుగు రాష్ట్రాల్లో నాటక పోటీలు ప్రారంభం

రవీంద్రభారతి: సాంస్కృతిక బంధు సారిపల్లికొండలరావు , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యువకళా వాహిని ఆధ్వర్యంలో డా.అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ 30వ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీలు బుధవారం రవీంద్రభారతిలో ప్రారంభమయ్యాయి. సాంస్కృతిక బంధు కొండలరావు, డాక్టర్ మామిడి హరికృష్ణలు ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి నాటక పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.అక్కినేని నాగేశ్వరరావు తెలుగు వెండితెరపై ఒక వెలుగు వెలిగిన గొప్ప మహనీయుడని, నాగేశ్వరావు పేరిట ఉపతెలుగు రాష్ట్రాల కళాకారులు నాటక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

డా.అక్కినేని నాగేశ్వరరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కొండలరావు, డా.మామిడి హరికృష్ణ

కళారవిందం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ యాబై సినీ వసంతాల గానాభిషేకం బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరిగింది. గాయనీ, గాయకులు ఆలపించిన మధురగీతాలు రంజింప చేశాయి. –ముషీరాబాద్

గణేష్ మండపాల తనిఖీ : గణేష్ నవరాత్రులను విజయవంతంగా జరుపుకోవాలని దక్షిణ,పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్ అన్నారు. బుధవారం ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాలను ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం నిమజ్జనం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. – మెహిదీపట్నం

బస్తీలో సమస్యలు పరిష్కరించాలి

మెహిదీపట్నం సెప్టెంబర్ 11: కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ డివిజన్ ఎండీలైన్స్‌లో అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎండీలైన్స్‌కు చెందిన ఎంఐఎం నాయకులు ఎమ్మెల్యేను కలిసి తమ బస్తీ సమస్యలను వివరించారు. రోడ్లు,డ్రైనేజీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.

బస్తీ సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న స్థానికులు

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

కాచిగూడ,సెప్టెంబర్ 11: తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డుల సమస్యలను పరిష్కరించి,హోంగార్డుల పనితీరును గుర్తించి సర్వీసులను క్రమబద్ధీకరించాలని హోంగార్డు ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హోంగార్డుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బుధవారం ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి హోంగార్డు ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవేతనాలు సమయానికి రాకపోవడంతో పిల్లల ఫీజులు కట్టలేక కుటుంబాలను పోషించలేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్, జాయింట్ సెక్రటరీ ఎస్. నారాయణరెడ్డి, మోహన్‌నాయక్, జంపయ్య, యాకయ్య, శంకర్ పాల్గొన్నారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారుడు నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని ఇస్తున్న హోంగార్డు ప్రతినిధులు

సేవాభావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు

కాచిగూడ,సెప్టెంబర్ 11: సేవాభావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉం టుందని, ఆ దిశగా నేటి యువత ముందు కు సాగాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గందమల్ల ఆనంద్‌గౌడ్ అన్నారు. రైజింగ్‌హ్యాండ్స్ సొసైటీ 13వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ న్యాయవాది రాజేశ్‌ప్రజాపతి ఆధ్వర్యంలో దివ్యాంగులు ,వృద్ధులు, పేద మహిళలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

పండ్లు పంపిణీ చేస్తున్న ఆనంద్‌గౌడ్,రాజేశ్‌ప్రజాపతి తదితరులు

దసరా కానుకగా పెండింగ్ డీఏలు చెల్లించాలి

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 11: విజయదశమి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఇవ్వాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్,ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు అన్నారు. ఈ మేరకు బుధవారం నాంపల్లి గృహకల్ప ఆవరణలోని సంఘం భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆంధ్రా రాష్ట్రంలో పని చేస్తున్న తెలంగాణ నాల్గవ తరగతి ఉ ద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకురావాలని,విజయ దశమి కానుకగా ఉద్యోగులకు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతూ తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహా అధ్యక్షులు ఎల్ దాస్య నాయక్, గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,కోశాధికారి కే ధన్‌రాజ్‌తో పాటు కేంద్ర సంఘం కార్యవర్గం,హైదరాబాద్ జిల్లా,నగర శాఖ కార్యవర్గం,33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్,ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు

సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రద్దుచేయాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 11: ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్ సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సీఎం ఎ.రేవంత్‌రెడ్డి సర్కార్‌లను డి మాండ్ చేస్తూ బుధవారం ట్యాంక్ బండ్ వద్ద బీఆర్.అంబేద్కర్ విగ్ర హం వద్ద దళిత బహుజనపార్టీ, ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సమితి, మాలమహానాడు కార్యకార్యకర్తలు ఆందోళన చేపట్టారు.డీబీపీ జాతీయ అధ్యక్షుడు సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ విగ్రహం వద్ద బైటాయించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్ష చేసి రద్దు చేయాలని.. దీని కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు (శ్రీకృష్ణ వర్గం) జాతీయ అధ్యక్షుడు పబ్బాతి శ్రీకృష్ణ, వాడాల భాస్కర్, సీహెచ్ రోజా లీల, అర్షల రాజు, సుబ్బారావు, పెండ్యాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేస్తున్న వడ్లమూరికృష్ణస్వరూప్ తదితరులు

ఇందిరా శక్తి పథకంలో భాగంగా కార్వాన్ డివిజన్ సాయి నగర్‌లో ఏర్పాటైన టైలరింగ్ దుకాణాన్ని లబ్ధిదారులతో కలిసి కార్వాన్ కార్పొరేటర్ మందగిరి స్వామి యాదవ్ ప్రారంభించారు. డీఎంసీ శశిరేఖా, యూసీడీ డీపీఓ లలితా కుమారి పాల్గొన్నారు.– కార్వాన్

రక్తదానం: రక్తదానం ప్రాణదానంతో సమానమని జై ఫ్రెండ్స్ అండ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం గోషామహల్ నియోజకవర్గం మంగళ్‌హాట్ గుఫానగర్‌లో జై ఫ్రెండ్స్ అండ్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాము, మల్లేష్, రాజు, గణేష్ పాల్గొన్నారు. –అబిడ్స్

బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలి

కాచిగూడ,సెప్టెంబర్ 11: తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

హైకోర్టు తీర్పు ప్రకారం కుల గణన చేపట్టాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్11:మూడు నెలల్లో కుల గణన చేపట్టాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ నాయకులు అన్నారు.బుధవారం చిక్కడపల్లిలోని కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టే విజయ్‌కుమార్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌లు మాట్లాడారు. కుల గణన ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. 15న జరిగే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి బహుజనులంతా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

అబిడ్స్ ఏసీపీతో చర్చలు

టీ.పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్ గౌడ్ ఆదివారం పదవీ బాధ్యతలను స్వీకరించనుండడంతో అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్‌ను ఆయన నివాసంలో కలిసి చర్చిస్తున్న భైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహిన్‌రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు. – అబిడ్స్

జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడిని బుధవారం రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అబిడ్స్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఈవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, కన్వీనర్ ఐత కిషోర్‌కుమార్ గుప్తా, వాసవీ దవాఖాన సెక్రటరీ కె మల్లికార్జున గుప్తా తదితరులు

అబిడ్స్: నాంపల్లి పటేల్‌నగర్‌లో నెలకొల్పిన వినాయక ప్రతిమకు పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు

అంబర్‌పేట: న్యూనల్లకుంటలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నేత గోనె ప్రదీప్‌రావు తదితరులు

గణనాథుడికి ఘనంగా పూజలు

అంబర్‌పేట, సెప్టెంబర్ 11: గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదో రోజు నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, వై.అమృత, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీ పీరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.శిరీషా ఓంప్రకాష్‌యాదవ్‌లు హాజరయ్యారు. గోవిందునగర్ సంక్షేమ సంఘం చైర్మన్ కె.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కుయ్య అరుణ్‌దాస్, సభ్యులు సెట్ల గోపాల్, సెల్ల మురళీ, బొమ్మరాజు ఈశ్వర్‌రావు, బద్దుల చంద్రకాంత్‌యాదవ్, అనితాయాదవ్, కుంబర్తి జ్యోతి, సెట్ల అపర్ణ, సామల రేణుక తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి దేవాలయంలో..
చిక్కడపల్లి: నగరంలో ప్రసిద్ధి గాంచిన ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో స్వామి వారి నవరాత్రి మహోత్సవం సందర్భంగా స్వామి వారికి బుధవారం పుష్ప అలంకరణనలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

చిక్కడపల్లి: అశోక్‌నగర్ స్ట్రీట్ నంబర్-9 లో గజానంద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహ తదితరులు

లక్ష్మీ గణపతి స్వామి దేవాలయంలో ..

ముషీరాబాద్: రాంనగర్ దేవి యూత్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నం వడ్డిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

మెహిదీపట్నం: లంగర్‌హౌస్ హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలలో పాల్గొన్న దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ తదితరులు

మెహిదీపట్నం: లంగర్‌హౌస్ నవభారత్ యూత్ ఆసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న టీవీ నటుడు సూర్య తదితరులు

కార్వాన్: చింతల బస్తీ అంబేద్కర్ నగర్‌లో తిరంగా యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న వినాయకుడు

కాచిగూడ: నెహ్రూనగర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గోల్నాక మాజీ కార్పొరేటర్ పద్మా

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్ తదితరులు–సుల్తాన్‌బజార్

అంబర్‌పేట: బాగ్‌అంబర్‌పేటలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

కాచిగూడ: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు నర్సింగ్‌బాబు, తదితరులు

IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT : HYDERABAD
A.S.No. 186 OF 2022

Between:
Pulasari Sakkamma (Died per L.R. Appellant No.2) ...Appellant
AND
P. Vishweshwar Reddy and 38 Others ...Respondents
To,
1. T. Srinivas Reddy, S/o. Late T. Narayana Reddy, Aged about 62 Years, Occ: Business, R/o. Plot No. 95, Tirumala Hills, Malakpet, Hyderabad. ...Respondent No. 27
2. Nirmala, W/o. Srinivas Reddy, Aged about 50 Years, Occ: Household, R/o. H. No. 12-2-422/85, Gudimalkapur, Mehdipatnam, Hyderabad. ...Respondent No. 31

Please take notice that the Appellants herein has filed A.S. No. 186 of 2022 on the file of the Hon'ble High Court for the State of Telangana, Hyderabad challenging the Decree and Judgment dt. 07.02.2022 passed in O.S. No.705 of 2013 passed by the Ld. III Addl. District Judge, R.R. District. The matter has been posted for your appearance on 23-09-2024. Kindly cause appearance in A.S. No. 186 of 2022 before the Hon'ble High Court for the State of Telangana, Hyderabad either in person or through an advocate on the next date of hearing in A.S. No. 186 of 2022, failing which the matter will be determined in your absence.

//BY ORDER//
Sd/- VADEENDRA JOSHI (Advocate)
Flat No. 101, Parimala Kunj Apartment,
Kachiguda Main Road, Hyderabad-500027.
Phone No. + 91 88853 75514